ప్రజాశక్తి
బుధవారం 4 డిసెంబర్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

సాగునీటి సంఘాల ఎన్నికలు మళ్లీ వాయిదా

త్వరలో కొత్త నోటిఫికేషన్



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గురువారం నుంచి జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే కొన్ని జిల్లాలో తుపాను ప్రభావంతో పాటు ఈనెల 10, 11 తేదీల్లో కలెక్టర్ల సదస్సు ఉండటంతో వాయిదా వేసినట్టు తెలిసింది. ఇప్పటికే రెండు దఫాలుగా ఈ ఎన్నికలు వాయిదా వేశారు.

జిల్లాలో 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 160 సాగునీటి సంఘాలకు ఎన్నికలకు ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 5న నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో మొత్తం 160 నీటి సంఘాలు, 22 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులతో పాటు సిసిఆర్‌సి పొందిన కౌలు రైతులు కూడా ఓటర్లుగా నమోదు చేశారు. జిల్లాలో రైతులు, కౌలు రైతుల జాబితాలను అధికారులు సోమవారం ప్రకటించారు.

పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతుకూ ఓటు ఉంటుందని అధికారులు చెబుతున్నా స్థానికంగా అధికార పార్టీ పట్టు నిలుపునకునేందుకు ప్రతిపక్ష మద్దతు దారులను వేర్వేరు కారణాలతో తిరస్కరించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆయకట్టు పరిధిలో సాగు భూమి ఉండే రైతు, సాగు చేసే కౌలు రైతుల జాబితాలను అధికారులు రెవెన్యూ అధికారులు సిద్ధం చేసినా స్థానికంగా ఉన్న నేతలు వీటిల్లో కొన్ని పేర్లు వేర్వేరు కారణాలతో తొలగింపచేసినట్టు తెలిసింది. 2015లో మాదిరిగానే చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నికలు జరపాలని యోచిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో రాజకీయంగా ఆధిపత్యం కోసం ప్రతిపక్ష పార్టీలు కూడా పోటీ పడే అవకాశం లేకపోలేదు. ప్రధానంగా టిడిపి, వైసిపి మధ్య కొన్ని చోట్ల పోటీ ఉంటుందని భావిస్తున్నారు. జనసేన కూడా కొన్ని గ్రామాల్లో పోటీకి పట్టుపట్టే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడటంతో అధికార పార్టీ వారు నిరుత్సాహానికి గురయ్యారు. ఎన్నికల వాయిదాతో నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా ప్రతిపక్ష పార్టీల వారు పరిశీలనకు గడువు ఇచ్చినట్టు అయింది. ఒక రైతులకు ఒక ఓటు ఉండాల్సి ఉండగా కొన్నిచోట్ల పలుమార్లు ఒకే పేరు ఉన్నట్టు తెలిసింది. పాస్ పుస్తకం నుంచి ఆధార్ కార్డు ఉన్నా కొంత మంది పేర్లు నమోదు కాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాను సవరించి తప్పులు లేకుండా చూడాలని అధికారులను రైతులు కోరుతున్నారు.



దీక్ష శిబిరం నుండి తహశీల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్తున్న కార్మికులు

అధికారులూ చట్ట ఉల్లంఘన

- గుడిసెల కూల్చివేతపై ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు
- నేటి నుండి రిలేదీక్షలు, రేపు పాదయాత్రకు కార్యాచరణ

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ గుడిసెలు కూల్చివేతపై ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు మంగళవారం దీక్షా శిబిరం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు రెండు కిలోమీటర్ల మేర భారీ ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ అధికారులే చట్టాలను ఉల్లంఘించడం సరికాదని, తమకు న్యాయం చేయాలని, భూములైనా ఇవ్వాలి.. నష్టపరిహారమైన ఇవ్వాలి.. అని నినదించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించగా కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు నాయకులు దుర్గారావు, యూనియన్ స్టీవెన్, ఎఐఎఫ్టియు నాయకులు కోటేశ్వరరావు, ▶ 2లో



మిల్లులో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

భారీగా బియ్యం నిల్వల స్వాధీనం

రెండు మిల్లుల్లోని నిల్వల నుండి 20 నమూనాలను పరీక్షలకు పంపిన అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని రెండు రైస్‌మిల్లులో సివిల్ సప్లయిస్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. తిమ్మాయపాలెం రోడ్డులో వెంకట రమణ రైస్ ఇండస్ట్రీస్, విఠంరాజుపల్లి వద్ద తిరుమల రైస్ ఇండస్ట్రీలో పల్నాడు జిల్లా పౌరసరఫరాల అధికారి నారదముని ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్ నాయక్, సిఎస్‌డిటిలు, ఆర్ఐ, వీఆర్వోలు తనిఖీ చేశారు. వెంకటరమణ రైస్ మిల్లులో 50 కిలోల తెల్లటి బియ్యం బ్యాగులు 750 నిల్వలను, రెండు బియ్యం రాశులను గుర్తించారు. ఈ మిల్లులో సుమారు 150 టన్నుల బియ్యం, తిరుమల రైస్‌మిల్లులో 15 టన్నులు బియ్యం బ్యాగులను గుర్తించారు. ఈ రెండు మిల్లుల్లోని బియ్యం నుండి 20 నమూనాలను సేకరించి డిఎంఒ కార్యాలయానికి పంపించామని, రేషన్ బియ్యమని నిర్ధారణైతే కేసులు నమోదు చేస్తామని డిఎస్ఒ చెప్పారు. అప్పటి వరకూ తమ స్వాధీనంలోనే ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా తనిఖీలు మొక్కుబడిగా చేశారనే విమర్శలు వస్తున్నాయి. వినుకొండ నియోజకవర్గంలో పదుల సంఖ్యలో రైస్‌మిల్లులున్నా రెండు మిల్లుల్లో తనిఖీలతో సరిపెట్టడం ఏమిటనే ప్రశ్నలు వస్తున్నాయి. తిమ్మాయపాలెం రోడ్డులోని ఒక గోడౌన్‌లో ఎఫ్‌సిఐ బియ్యం బ్యాగుల నిల్వలను గుర్తించిన గుర్తించిన అధికారులు కొద్దిసేపటికి వదిలేసారని సమాచారం.

జయదేవ్ పునరాగమనం

రాజ్యసభ సీటు కోసం ముమ్మర ప్రయత్నాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



గత సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు రాజకీయాల నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించిన గుంటూరు మాజీ ఎంపి గల్లా జయదేవ్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. తాజాగా రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒకటి తనకు కేటాయించాలని టిడిపి పార్టీ అధినేత చంద్రబాబును కోరగా ఆయన సూచన ప్రాయంగా అంగీకరించారు. అయితే ప్రస్తుతం మూడు రాజ్యసభ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో అవకాశం కల్పిస్తారా లేదా మరో సారి అవకాశం కల్పిస్తారా? అనేది సందేహస్పదంగా మారింది.

పార్లమెంటులో మిస్టర్ మోడీ అని సంబోధించినందుకు గల్లా జయదేవ్‌ను అప్పట్లో ఎన్‌డిఎ ప్రభుత్వం టార్గెట్ చేసింది. ఈయన వ్యాపారాలపై దృష్టి కేంద్రీకరించింది. పలు అక్రమాలు జరిగాయంటూ ఈడి దాడులు చేయించింది. అదే సమయంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కూడా ఆయన వ్యాపారాలకు సంబంధించి పలు ఇబ్బందులకు గురిచేయడంతో ఆయన తెలంగాణలో తమ సంస్థ అయిన అమరరాజా బ్యాటరీ కంపెనీల విస్తరణకు శ్రీకారం చుట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎదురైన ఇబ్బందుల నేపథ్యంలో తాను రాజకీయాల నుంచి విరమించుకుంటున్నట్టు గల్లా జయదేవ్ గత జనవరి 28న గుంటూరులో ప్రకటించారు. 2014, 2019లో ఆయన గుంటూరు ఎంపిగా గెలుపొందారు. 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్ష ఎంపిగా వ్యాపారాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని తెలిపారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు, 2018లో బిజెపి ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రవేశపెట్టి నందునకు తనను ▶ 2లో

నరసరావుపేటకు ఈగల్ టీం డైరెక్టర్

గంజాయి, మత్తు చాక్లెట్లు పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులకు అభినందన - 2 లో



విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి చర్యలు

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాలకు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులను సమాజంలో భాగస్వామ్యులను చేసి వారిని విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించడంతోపాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు వర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న పిల్లల నుండి స్కూల్స్‌లోని ప్రత్యేక అవసరాల పిల్లల వరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోని భవిత సెంటర్ల ద్వారా ప్రత్యేక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో డిగ్రీ, ఆపై చదువులు చదువుకోవడానికి హాస్టల్ ఏర్పాటు చేసి, స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వికలాంగుల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను అధిగమించటానికి ప్రభుత్వం ▶ 2లో

నరసరావుపేటకు ఈగల్ టీం డైరెక్టర్

గంజాయి, మత్తు చాక్లెట్లు పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులకు అభినందనలు తెలిపిన ఆకె రవికృష్ణ



ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకే కూటమి ప్రభుత్వం ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని టీమ్ డైరెక్టర్ ఆకె రవికృష్ణ చెప్పారు. నరసరావుపేట ఎక్సైజ్ పోలీసులు సోమవారం కోటప్పకొండ సమీపంలోని ఈటి గ్రామంలో గంజాయితో పాటు 400 మత్తు చాక్లెట్‌లను గంజాయిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈగల్ టీమ్ డైరెక్టర్ ఆకె రవికృష్ణ నరసరావుపేట ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌ను మంగళవారం సందర్శించి అధికారులు, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్టంలో గంజాయి నిర్మూలనకు ఈగల్ టీం నిష్పక్షపాతంగా పనిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చిందని చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాల క్రయవిక్రయాలపై సమాచారం ఉంటే 1972 నంబర్‌కు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం పల్నాడు జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఎక్సైజ్ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని రవికృష్ణ సందర్శించారు. కార్యక్రమంలో ఈగల్ టీమ్ ఎస్పీ నాగేష్, పల్నాడు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎఇ రవీంద్ర, సిఐ సోమయ్య పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశాల్లో రాజకీయాలొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 7న పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)ను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించే కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, దాతలను ఆహ్వానించాలన్నారు. ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కేవలం ఆహ్వానితులుగా మాత్రమే హాజరవుతారని, పాఠశాల ఆవరణంలో ప్రజాప్రతినిధుల బ్యానర్లు, రాజకీయ ప్రసంగాలకు తావు లేదనే విషయం ప్రజా ప్రతినిధులకు స్పష్టంగా చెప్పాలని సూచించారు. ప్రతి విద్యార్థికీ ప్రోగ్రెస్ కార్డులు అందించడంతోపాటు దానిపై తల్లిదండ్రులకు తప్పనిసరిగా వివరించాలన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు, సలహాలు నమోదు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగానే ప్రతి పాఠశాలలో వైద్యశిబిరాలు నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవిని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సంబంధ విషయాలపై తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం సమయానికి సమావేశం ముగించాలని చెప్పారు.

అధికారులూ చట్ట ఉల్లంఘన

(మొదటి పేజీ తరువాయి)

కె.ఆదినారాయణ, సిఐటియు నాయకులు డి.వెంకటరెడ్డి మాట్లాడారు. కంచే చేను మేసినట్లు ప్రభుత్వ అధికారులు చట్టాలను ఉల్లంఘిస్తారా? అని ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ధిక్కరిస్తున్న ఎన్నారై యాజమాన్యానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. తమకు న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం ఇచ్చేంతవరకూ కదిలేది లేదన్నారు. గుడిసెలను కూల్చివేతపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాము ఒంటిరిగా లేమని, సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, వైఎస్ఆర్టీయు, ఐఎఫ్టియు, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్‌లూ కూడా తమకు మద్దతుగా ఉన్నాయని చెప్పారు. తమ సమస్య పరిష్కారిని ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపాలని కోరారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి లోకేష్ జోక్యం చేసుకోవాలని కోరారు. 2038లో ఫ్యాక్టరీ యాజమాన్యం 137 ఎకరాల భూమిని అతి స్వల్ప ధరకు (వందల రూపాయల్లో) కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. కార్మికులు అప్పటినుండి తమ కష్టార్జితంతో భూములు విలువ పెరగటానికి తోడ్పడ్డారని, నేడు ఆ భూముల విలువ రూ.2000 కోట్లకు చేరుకుందని గుర్తు చేశారు. అందులో నాలుగో వంతు కార్మికులకు నష్టపరిహారంగా ఇస్తే సరిపోతుందని చెప్పారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

కూల్చివేత విషయం నాకు తెలియదు : సూపరిండెంట్

పాకలు కూల్చివేత విషయం తమకు తెలియదని తహశీల్దార్ కార్యాలయం సూపరిండెంట్ కార్మికులతో చెప్పారు. స్థానిక వీఆర్వో ఈన్నయ్య పోలీసులు పిలిస్తే వెళ్లారని, ఎమ్‌టిఎంసి కమిషనర్‌కు సమస్య తెలుసని, తమకు ఇందులో సంబంధం లేదని అన్నారు. ఇకపై తాము భూములు విషయంపై జోక్యం చేసుకోబోమని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, రూరల్ కార్యర్శి పి.కృష్ణ నాయకులు కె.కరుణాకర్‌రావు, ఎం.ఆశీర్వాదం, బి.అంకయ్య, సాంబశివరావు, యెహోషువ, బాష, రమాదేవి, ఎం.శారదా, సారమ్మ, శివమ్మ, అమనుల ఖాన్, ఎస్.కె ఆరిఫ్, సామ్రాజ్యం, ఇమాంబి, దుర్గ, నాని, నాగేశ్వరరావు, ఎం.గురవయ్య, సుబ్బారావు, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

నేటి నుండి దీక్షలు... రేపు పాదయాత్ర

ఈ సందర్భంగా ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమ కార్యచరణను ప్రకటించారు. బుధవారం నుండి దీక్ష శిబిరంలో రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం దీక్ష శిబిరం నుండి మంగళగిరి ఎమ్‌టిఎంసి కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ఏ హక్కుతో తమ గుడిసెలు కూల్చి వేశారు కమిషనర్ సమాధానం చెప్పాలని కోరారు.

విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పింఛను అందిస్తుందన్నారు. పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచినట్లు చెప్పారు. పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు బ్యాక్‌లాగ్ ఖాళీల ద్వారా భర్తీ చేయటం, అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ వంటివి చేపట్టామన్నారు. వికలాంగులు ఎవరైనా వ్యాపారం చేసుకోవడానికి సబ్సిడీలు, రుణాలూ అందిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు సాధిస్తున్న విజయాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా సమాజంలో నిలబెడుతున్నాయన్నారు. విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగులు కూడా సమాజంలో భాగమని, వారి కష్టాలు తెలుసుకొని సిఎం చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తొలుత విభిన్న ప్రతిభావంతులైన పిల్లలతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యే మాధవి కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ చెస్ పోటీలు ఆడుతున్న వికలాంగుల ప్రతిభను ఆశక్తిగా తిలకించారు. కార్యక్రమం అనంతరం ముగ్గురు వికలాంగులకు ల్యాప్ టాప్‌లు, మరో ముగ్గురికి స్మార్ట్‌ఫోన్లు బహూకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ అసోసియేషన్ సభ్యులను, ఎన్‌జిఒలను సత్కరించారు. కార్యక్రంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ ఎడి సువార్త, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి పాల్గొన్నారు.

విఓఎ తొలగింపుపై పొంతన లేని మాటలు

తొలగించినట్లు పీడీ ప్రకటన.. లేదంటున్న ఎంపిఎం..

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విఓఎ (యానిమేటర్) తొలగింపు విషయమై మండలంలోని గొట్టిపాడుకు చెందిన రాధాకృష్ణ స్వయం సహాయక సఘం సభ్యులు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో సోమవారం ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ స్పందించారు. యానిమేటర్ జె.శ్రీకాంతంను రాధాకృష్ణ గ్రూపు సభ్యుల తీర్మానం మేరకే తొలగించినట్లు తమ విచారణలో తేలిందని, సంఘం సభ్యులతో సరిగా ప్రవర్తించకపోవడం, సరైనసమాచారం ఇవ్వకపోవడం ఇందుకు కారణాలని పేర్కొంటూ మంగళవారం ప్రకటన జారీ చేశారు. అయితే ఇందుకు విరుద్ధంగా స్థానిక ఎపిఎం చెబుతున్నారు. సోమవారం మహిళల ఆందోళన సందర్భంగా ఎపిఎం లాజర్‌ను ఎస్ఐ నాగేంద్రం వివరణ కోరగా.. యానిమేటర్‌ను తాను తొలగించలేదని, శనివారం కూడా మూడు గ్రూపులకు రుణాలు మంజూరు చేయాలని చెప్పానని సమాధానమిచ్చారు. సంఘం మహిళలు ప్రస్తావిస్తున్న అంశాలపై తాను మరోసారి పరిశీలిస్తానని అన్నారు. అయితే మహిళల వాదన మరోలా ఉంది. యానిమేటర్‌ను తమకు తెలియకుండా తొలగించారని, తమ సంతకాలు ఫోర్జరీ చేసి తీర్మానం చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. తమ సంఘం బాధ్యతలను మరో యానిమేటర్ అయిన నేతల స్వాతికి అప్పజెప్పారని, ఆమె తమ సంఘం ఖాతాలో లాగిన్ అయ్యినట్లు ఆమె ఆధార్ కార్డు కనిపిస్తోందని చెబుతున్నారు. తమ సంఘానికి తొలుత యానిమేటర్‌గా వ్యవహరించిన అనురాధ అవినీతికి పాల్పడ్డారని, ఈ విషయాన్ని ఆమె కూడా లిఖిత పూర్వకంగా అంగీకరించారని మహిళలు చెబుతున్నారు. అయితే ఆమెను తొలగించకుండా ఆమె ప్రమేయంతోనే స్వాతీని తమ సంఘానికి యానిమేటర్‌గా బాధ్యతలు అప్పగించారని ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఈ విషయంలో ఎపిఎం, జిల్లా అధికారులు, స్వయం సహాయక సంఘాల వాదనలు భిన్నంగా ఉన్నాయి.

జయదేవ్ పునరాగమనం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగాపెట్టుకుని ఈడి దాడులు చేయించిందన్నారు. తన వ్యాపారాలన్నీ కేంద్ర నిఘా పరిధిలోనే ఉన్నాయన్నారు. సిబిఐ, ఈడి నా ఫోన్లను ట్యాప్ చేస్తున్నాయన్నారు. అప్పటి పరిస్థితుల్లో రాష్ట్రంలో టిడిపి గెలవదని భావించిన గల్లా జయదేవ్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎన్‌డిఎలో చేరడం, ఎన్‌డిఎ కూటమి విజయం సాధించడంతో ఆయన మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. 2014 నుంచి 2024 వరకు గుంటూరు ఎంపిగా ఉన్న కాలంలో జిల్లా రాజకీయాల్లో ఆయన ఎప్పుడూ వివాదాల్లో తలదూర్చలేదు. నిబద్ధత కలిగిన నాయకుడిగా వ్యవహరించారు. దీంతో చంద్రబాబు కూడా గల్లా జయదేవ్ పట్ల సానుకూలతోనే ఉండేవారు. రాజధాని అమరావతికి పలు అనుమతుల విషయంలో కూడా ఆయన పార్లమెంటులో చర్చించి ఇండియా మ్యాప్‌లో అమరావతి పేరును పొందుపర్చడంలో కృషి చేసి అమరావతి రైతుల అభిమానాన్ని చూరగొన్నారు. అమరావతి రైతులకు ఆదాయపన్ను మినహాయింపు విషయంలో కూడా పార్లమెంటులో పలు దఫాలు చర్చించారు.



ట్రోఫీని అందిస్తూ అభినందిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

బ్యాడ్మింటన్‌లో మళ్లీ మెరిసిన శావల్యాపురం

బాలికలకు ఎమ్మెల్యే అభినందన

ప్రజాశక్తి - వినుకొండ

అన్ని రాష్ట్రాల్లోకెల్లా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యుత్తమ క్రీడా విధానం అమల్లోకి రాబోతోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చెప్పారు. తన నియోజవర్గంలోని అత్యుత్తమ క్రీడాకారులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం వినుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో శావల్యాపురం పిఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ కు చెందిన బాలికలు అండర్-17 రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో వరుసగా రెండోసారి ఛాంపియన్‌షిప్ సాధించగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. దీంతోపాటు సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే వారికి రాష్ట్ర ప్రభుత్వం పట్టం కట్టనుందన్నారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారుల వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఒలింపిక్స్ క్రీడల్లో పతకాలు సాధించిన వారికి గరిష్ఠంగా రూ.7 కోట్లు, కనిష్ఠంగా రూ.3 కోట్లు, పోటీల్లో పాల్గొన్నవారికి రూ.15 లక్షలు వంటి ప్రోత్సాహకాలు, రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల పెంపు వంటి అనేక నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి.వెంకట నాగేశ్వరరావు, పీడీ రాధాకృష్ణమూర్తి, వినుకొండ, శావల్యాపురం, బొల్లాపల్లి ఎంఇఒలు ఎస్.కె.జుఫ్రుల్లాఖాన్, ఎం.సాంబశివరావు, పార్వతి, శావల్యాపురం పాఠశాల హెచ్‌ఎం బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మాణిక్యవరప్రసాద్ తదితరులు

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

రైతులు, రైతు కూలీలు కలిసి సమన్వయంతో పని చేసుకుంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. భూమి లేని రైతులు, రైతు కూలీ సమస్యలపై రైతు సదస్సు'ను మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతలకు అండగా తామంతా ఉంటామని చెప్పారు. రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కషి చేద్దామని తెలిపారు. కలిసి సాగు చేద్దాం.. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుద్దామని పిలుపునిచ్చారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వాణిజ్య-వ్యాపార నిర్వహణ శాస్త్రాల పీఠాధిపతి ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సామజిక సామరస్యత జాతీయ అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఆచార్య రామినేని శివరాంప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఆర్ట్స్, లా కళాశాలల ఆచార్యులు ఎం.సురేష్ కుమార్, అశోక్ కుమార్, పలు జిల్లాల నుంచి రైతులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE V ADDL.DIST.JUDGE:: GUNTUR
M.V.O.P.No.1129/2022

Between:
Prathapu Kotaiah & Others..... Petitioners
And
M/s.Reliable Transport Rep.by its Authorized person & Others.
.... Respondents

To,
R-2: Bipin Kumar @ Beerendra, S/o. Not Known , C/o. M/s.Reliable Transport, 32A, Lower Range, 3rd Floor Kolkatta, West Bengal (Driver of the Lorry bearing No. WB23C4372)

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటులో ప్రతాపు కోటేశ్వరరావు మరణించినందున నష్ట పరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 2వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:30-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:30-12-2024

బి.బాలాజీ విశ్వనాథ రెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు,

Notice
IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P.No:396/ 2023

Between:
Shaik Hasan .... Petitioner
And
Govindbhai Sivabhai Khandhar& Others
... Respondents

To,
R-3: Raffic Satti, S/o.Ismail, (Driver of the Lorry GJ 10 TV 5117) Jaynagar Village and Mandal, Jaynagar, Gujarath State

పై నెంబరు O.P.ని పిటీషనరు యాక్షిడెంటుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:30-12-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:30-12-2024

కె. శివ ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు. సెల్: 9848119447

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: GUNTUR
DISPUTE. No.95 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Tenali Branch Guntur, Rep. By it's Assistant Division Manager,
...Disputant
AND
Middepogu Vinay Kumar & Others
...Opponents

Notice to Opponents 2
2.Mandala Venkata Siva Rami Reddy , S/o Ratna Reddy ,Aged about 53 Years,Occ:Asst Laber Officer,IV-Circle ,Laber Office Guntur,R/o: D.No : 5- 505 , VR Appartments , Tadepalli, Guntur dist.
...(Opponent-2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-12-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on 10-12-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR
Hearing Date:10-12-2024

ఫిక్సిడ్ డిపాజిట్ పోయినది

బాపట్ల జిల్లా, అమర్తలూరు మండలం, పెదపూడి గ్రామం, తెనాలి ఏసుపాదం గారి భార్య తెనాలి సుజన అను నేను యావన్మందికి తెలియజేయునది. నాకు కూచిపూడి యూనియన్ బ్యాంక్ నందు నా పేరున వున్న ఫిక్సిడ్ డిపాజిట్టు నెం. 083613030000412 గల బాండు ది.2-12-2024న పెదపూడి గ్రామం నుండి కూచిపూడి బ్యాంకుకు వెళ్ళుచుండగా బండికి తగిలించిన కవరు జారిపోయినది. రోడ్డుపై వెతికినను, ఆ దారిన వెళ్ళుచున్న వారిని విచారించినను నా కవరు ఆచూకి తెలియలేదు. సదరు కవరు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోను నెంబరుకు తెలియజేయగలరు.

తెనాలి సుజన
పెదపూడి గ్రామం
సెల్ నెం.**6304703883**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.102/2017

భీమనాదం వెంకారెడ్డి .... వాది
Vs.
భీమనాథం రాఘవరెడ్డి (died) & ఇతరులు
.... ప్రతివాదులు

ప్రకటన

To
D8) నలమాలపు శివపార్వతి W/o చంద్రశేఖర్ రెడ్డి, R/o S.B.I. ప్రక్కన, ఏటుకూరు రోడ్డు, గాంధీనగర్, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 27-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు కోర్టువారి ఎదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి దావా లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను.లేని ఏడల దావాను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT GUNTUR
DISPUTE. No.97 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Guntur Branch, Rep. By it's Assistant Division Manager,
....Disputant
AND
Taiye Manikanta & Others
...Opponents

Notice to Opponents 1 & 5
1.Taiye Manikanta, S/o .Samba Siva Rao, Aged about 33 Years, Properties, R/o: D. No : 3-1-659, Fathimapuram, Guntur, Guntur District.
(Opponent-1)
5.Mallavarapu Venkata Subba Rao, S/o. Venkaiah, A/about 50 Years, Inspector Of Police, Intelligence, Ongole, R/o: Flat .No : 206, Prakash Nagar, Guntur, Guntur District.
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-12-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on 10-12-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR
Hearing Date:10-12-2024

కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వండి

లోక్‌సభలో లావు శ్రీకృష్ణదేవరాయులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం (పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) పథకాన్ని కౌలు రైతులకు వర్తింప చేయాలని పార్లమెంటులో టిడిపి పక్షం నాయకులు, నరసరావుపేట ఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు కోరారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ పీఎం -కిసాన్ సమ్మాన్ నిధి పథకం నుండి దాదాపు 9 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతుండగా, అసలు సాగు చేసే కౌలు రైతుకు అర్హత, గుర్తింపు లేకపోవడం బాధాకరం అన్నారు.కౌలు రైతుల సాధికారత కోసం సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో కూడిన చట్టాన్ని ప్రవేశపెట్టి క్రియాశీలక చర్యలను తీసుకున్నట్లు చెప్పారు. కౌలు రైతుల హక్కుల కోసం జాతీయ చట్టాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తాను ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. మామూలు రైతుల మాదిరిగానే కౌలు రైతులను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసి చేర్చి ప్రభుత్వ పథకాలు క్రెడిట్ వ్యవస్థలోకి అర్హత కల్పించాలన్నారు. ఈ సమస్యలను పరిగణలోకి తీసుకుని, వారికి మేలు కలిగేలా నిర్ణయాలను తీసుకోవాలని కోరారు. రైతు బాందవుడు ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి సందర్భంగా వారి ఆశయాలను, స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తూ,, కౌలు రైతుల సంక్షేమంపై కేంద్రం దృష్టి సారించి వారికి మేలు కలిగే నిర్ణయాలకు తీసుకోవాలని కోరారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: GUNTUR
DISPUTE. No.104 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kothapeta Branch Guntur, Rep. By it's Assistant Division Manager,
...Disputant
AND
Mathangi Mary Jayamma & Others
...Opponents

Notice to Opponents 1
1. Mathangi Mary Jayamma, W/o. Yesupadam, Aged about 65 years, Pension Holder, R/o. D .NO. 5-20-21, 1/17 Lane, Brodipet, Near Bala Kuteer School, Guntur, Guntur District.
(Opponent-1)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-12-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on 10-12-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR
Hearing Date:10-12-2024

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
F.D.P.No.413/2011
IN
O.S.No.23/1983

ఉండవల్లి పిచ్చయ్య (died) & ఇతరులు ..పిటీషనర్స్
Vs.
ఉండవల్లి బ్రహ్మయ్య (died) & ఇతరులు
.... రెస్పాండెంట్స్

ప్రకటన

To
R12) ఉండవల్లి నాగ మార్గ సహస్రాచారి S/o లేటు లక్ష్మినారాయణ గంటలమ్మ చెట్టు దగ్గర, పాటిగడ్డ, చిలకలూరిపేట టౌన్, మండలం, పల్నాడు జిల్లా.

పై ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు పిటీషన్‌లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ ఫైనల్ డిక్రీ పిటీషన్‌ను తేది. 17-12-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30ని.లకు పైకోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరయి పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్ ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి.

నాటుసారా తయారీదారులు అరెస్టు

ప్రజాశక్తి - వెల్దుర్తి : మాచర్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ రమణ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు మంగళవారం గ్రామంలో దాడులు నిర్వహించా మని సిఐ తెలిపారు. మండుతున్న బట్టి పై నాటు సారాయి తయారు చేస్తున్న గుండ్లపాడుకి చెందిన ఇద్దరు వ్యక్తుల్ని, 20 లీటర్ల నాటు సారాయి కలిగి ఉన్నందున అరెస్ట్ చేసి మాచర్ల కోర్టులో హాజరు పరిచారు. 400 లీటర్ల బెల్లపు ఊటను కూడా ధ్వంసం చేశామని తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి, ఇతర రాష్ట్రలకు సంబంధించిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం,ప్రకాష్ నగర్, శ్వేత రెసిడెన్సీ R/D.No 12-5-33 నివాసి కొత్తూరి సురేష్ కుమార్ S/o శివ శంకరరావు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా పట్టణ సమీపం లోని ఎస్.ఆర్.కె.టి వెనుక వైపు 0.05.1/2 (264 గజాలు) స్థలానికి సంబంధించి నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన డాక్యుమెంట్ నెం.3029/2016, 17420/2008, 8479/2008 గల ఒరిజినల్ దస్తావేజులను జిరాక్స్ కోసం ది.26-11-2024 న నిమిత్తం ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై రిక్షా సెంటర్ వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో లేదా 9849767676 నెం.లో సంప్రదించగలరు.సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్ట పరంగా నేను తీసుకునే చర్యలకు బాధ్యులగుదురు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: GUNTUR
DISPUTE. No.106 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Guntur Branch, Rep. By it's Assistant Division Manager, **...Disputant**
And
Battula Siva & Others
...Opponents

Notice to Opponents 1
1.Battula Siva, S/o Yellaiah,Aged about 43 Years, O.T Technician, Quality Hospital, Kotha Pet, Guntur, R/o: D.No : 15-14-126, 3rd Lane , R.T.C Colony , Near Kanna School, Guntur Dist. **(Opponent-1)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-12-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on 10-12-2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR
Hearing Date:10-12-2024

కాల్వలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - మేడికొండూరు

పేరేచర్ల గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. పోలీసులు కేసు విచారణ చేపట్టారు. మృతుడి వయసు 46సంవత్సరాలు ఉండి, ఎరుపు రంగులో ఉన్నాడన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై షేక్ ఖాజీ బాబా తెలిపారు. వివరాలకు మేడికొండూరు పోలీస్ స్టేషన్ నెంబర్ 08641 239233 నువ్వు సంప్రదించాలని తెలిపారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినది

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం,ప్రకాష్ నగర్, శ్వేత రెసిడెన్సీ R/D.No 12-5-33 నివాసి కొత్తూరి ఉమా మహేశ్వరి w/o సురేష్ కుమార్ అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా పట్టణ సమీపం లోని ఎస్.ఆర్.కె.టి వెనుక వైపు 0.05.1/2 (264 గజాలు) స్థలానికి సంబంధించి నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన డాక్యుమెంట్ నెం.20154/2015, 8530/2010, 9242/2009 గల ఒరిజినల్ దస్తావేజులను జిరాక్స్ కోసం ది.26-11-2024 న నిమిత్తం ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై రిక్షా సెంటర్ వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లో లేదా 9849767676 నెం.లో సంప్రదించగలరు.సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్ట పరంగా నేను తీసుకునే చర్యలకు బాధ్యులగుదురు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: GUNTUR
DISPUTE. No.99 /2023

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Tenali Branch Guntur, Rep. By it's Assistant Division Manager,
...Disputant
AND
Parisa Naga Malleswara Rao & Others **...Opponents**

Notice to Opponents 3
3. Gurram Srinivasa Rao, S/o Venkata Narayan, aged about 42 years, R/o D.no:3-79, Duggirala Po & Md, Guntur District. **(Opponent-3)**

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-12-2024 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Collectorate Compound, Guntur on 10-12- 2024 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

KASU VENKATA REDDY.,
Advocate
GUNTUR
Hearing Date:10-12-2024

కష్టాల పెట్టుబడి.. నష్టాల దిగుబడి..

- ఎకరాకు 30 బస్తాలే దిగుబడి
- రూ.1300కు పడిపోయిన బస్తా ధాన్యం ధర
- కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందికరంగా తేమశాతం నిబంధన
- మళ్లీ భయపెడుతున్న తుపాను





జమ్మలమడకలో వర్షం జల్లులు తగ్గటంతో ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతు.. తుపాను ప్రభావంతో పడిపోయిన కంకిదశలో ఉన్న వరిపైరు (ఇన్‌సెట్)

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి తగ్గి, మద్దతు ధర లేకపోవటంతో రైతులు డీలా పడ్డారు. గతేడాది వర్షాలు సరిగా లేకపోవడం, సాగుకు నాగార్జున సాగర్ కుడి కాల్వ ద్వారానైనా నీరు విడుదల చేయకపోవటంతో ఆయకట్టు భూములు బీళ్లుగా మారాయి. ఈ ఏడాది సమయానికి సాగర్ జలాలు విడుదల కావటంతో రైతులు అప్పులు చేసి మరీ ఉత్సాహంగా వరి సాగు చేశారు. కష్టనష్టాలకోర్చి పండించారు. చివరకు దిగుబడి తగ్గి, తగిన మద్దతు ధర లేకపోవటంతో వారి ఆశలు ఆడియాసలయ్యాయి.

మాచర్ల ప్రాంతంలో ప్రధానంగా సాగర్ కుడి కాలువ ఆయకట్టు కింద వరి పంట సాగు చేస్తూంటారు. కొద్ది రాజులుగా వరి కోతలు జరుగుతున్నాయి. మాగాణి పొలాల్లో వరి కోతలు కోసి, కుప్పనూర్చి, తూర్పారపట్టి, వడ్ల గింజలను బస్తాల్లో నింపుతున్న సమయంలో అప్పటి వరకు రైతు ముఖంలో ఉన్న చిరునవ్వు మాయమైంది. ఎకరాలకు 40 బస్తాలు పైగా వస్తాయని ఆశించగా 30–35 బస్తాల దిగుబడి మాత్రమే రావడం రైతులను నిరాశపర్చింది. దిగుబడి చూసుకొని, పెట్టుబడులు గుర్తుకు తెచ్చెకొని రైతులు ఆవేదన చెందుతున్నారు.

తుపాను భయం ...

అసలే దిగుబడి తగ్గి, ధర లేక దిగాలు పడుతున్న రైతన్నలను ఫెంగల్ తుపాను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. మాచర్ల వ్యవసాయ శాఖ ఎడిఎ కార్యాలయ పరిధిలో మొత్తం 16,700 ఎకరాలల్లో వరి సాగు చేశారు. అందులో 60 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. తుపాన్ ప్రభావంతో రెండు రోజులుగా చిన్న జల్లుగా వర్షం పడుతుంది. అదే పెద్ద వర్షం పడితే తీవ్ర నష్టం వాటిల్లితుందని కోసిన పంట కల్లాల్లో ఉన్న రైతులు, పంట కోయాల్సిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొంతమంది ధాన్యంపై పట్టాలు కప్పి కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. కోత దశలో ఉన్న పొలం వరిగి కొద్ది పాటి నష్టం వాటిల్లింది.

ఎకరాలకు రూ.40 వేలు దాటిన పెట్టుబడి

పంట సాగుకు పెట్టుబడులు పెరిగాయి, ఎకరాకు రూ.40 వేలకు పైగానే ఖర్చుచేశారు. దుక్కి దున్నటం, నారు పోయటం, ఎరువులు, పురుగుమందులు, వరి కోత ప్రతి పనికి పెట్టుబడులు పెరిగాయి. డీఏపీ బస్తాకు రూ.1300, 20–20 బస్తాకు రూ.1200, యూరియా బస్తా రూ.267 పెట్టి సాగు చేశారు. కూలి ఖర్చులూ అధికమే. కౌలు రైతుల పరిస్థితి మరింత ఆధ్వానంగా ఉంది. ఈ పెట్టుబడికి తోడు వారు రూ.15 బస్తాలు కౌలు చెల్లించాలి.

తగ్గిన ధర - కొనేందుకు ముందుకు రాని వ్యాపారులు

నిన్నమొన్నటి వరకు 75 కిలోల బస్తా రూ.1400కు కొనుగోలు చేశారు. ప్రస్తుతం ధర రూ.1300కు పడిపోయింది. ఈ ధరకు కొనుగోలు చేసేందుకు కూడా వ్యాపారులు ముందుకు రావటం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటి రేటుకు విక్రయించినా రైతులకు పెట్టుబడి తిరిరి రాని పరిస్థితి. ప్రభుత్వం వరి మద్దతు ధర రూ.1,725–ఉండగా, తేమ 16 శాతం పేరుతో ఉన్న నిబంధనలు రైతులకు అడ్డంకిగా మారాయి. అమ్మకాలకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నా నిబంధనలు ఇబ్బందికరంగా ఉండటంతో ప్రైవేటు వ్యాపారులకు అమ్మడానికే రైతులు మొగ్గు చూపుతున్నారు. వ్యాపారులు కూడా సిండికేటుగా ఏర్పడి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. రైతులు ఎక్కువ నష్టపోకుండా నిబంధనలను సడలించి ప్రభుత్వం కొనుగోలు చేస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు.

పంటకు పెట్టిన పెట్టుబడి తదితర ఖర్చులు చూస్తే.. చేసిన కష్టానికి కూలీ కూడా రాదు. ఇక దాళ్వపంట పైనే ఆశలన్నీ. అదీకూడా సాగర్ కాల్వ నీరు వదిలితేనే.

ధాన్యం కొనేవారు లేరు..



కూరాకుల వెంకటేశ్వర్లు, రైతు, జమ్మలమడక.

మొన్నటి వరకు వ్యాపారులు ధాన్యాన్ని కొన్నారు. ఇప్పుడు కొంటానికి ఎవరూ ముందుకు రావటం లేదు. ధర కూడా రూ.1300 మాత్రమే. వ్యాపారులు సిండికేటయ్యారు. అప్పులు తెచ్చి సాగు చేశాను. తొందరగా ధాన్యం అమ్ముడుపోకపోతే వడ్డీలు పెరుగుతాయి. నిబంధనలు లేకుండా తెలంగాణా ప్రభుత్వం లాగా మన ప్రభుత్వం కూడా ధాన్యాన్ని కొలుగోలు చేయాలి.

దిగుబడి తగ్గింది..



బాసెట్టి వెంకటేశ్వర్లు, కౌలు రైతు జమ్మలమడక.

ఏడెకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశా. వాతావరణ మార్పులు, అధిక వర్షాలు, తెగుళ్ల కారణంగా ఆశించిన దిగుబడి రాలేదు. ఎకరాకు 40 బస్తాలుపైగా దిగుబడి వస్తుందని అనుకుంటే 30 బస్తాలే వచ్చాయి. కౌలు ఎకరాకు 15 బస్తాలు చెల్లించాలి.



తహశీల్దార్‌కు తమ అభిప్రాయాలు చెబుతున్న రైతులు

పెట్రో పైప్‌లైన్ బాధితులతో తహశీల్దార్ సమావేశం

ప్రజాశక్తి - నకరికల్లు

భారత పెట్రోలియం పైప్‌లైన్ నిర్మాణ నేపథ్యంలో భూమి కోల్పోయే రైతులకు సముచితమైన నష్టపరిహారం అందచేసేలా చర్యలు తీసుకుంటామని తాహశీల్దార్ పుల్లారావు చెప్పారు. నరసింగపాడు సచివాలయంలో భూమి కోల్పోయే రైతులతో భారత్ పెట్రోలియం సిబ్బందితో కలిసి తహశీల్దార్ మంగళవారం సమావేశమయ్యారు. రైతులు మాట్లాడుతూ గతంలో సెంటుకు రూ.2 వేల చొప్పున ఇస్తామని చెప్పారని, ఈ మొత్తాన్ని పెంచాలని కోరారు. పంట కాలంలో పనులు చేపట్టేటట్టయితే పంట నష్టపరిహారమూ చెల్లించాలన్నారు. వీలైనంత వరకు వేసవిలోనే పైపులైన పనులు చేపట్టాలని కోరారు. ఈ అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహశీల్దార్ చెప్పారు.



నివాళులర్పిస్తున్న నాయకులు గద్దె చలమయ్య తదితరులు

సిపిఎం అభిమాని దుగ్గి ఆంజనేయులు మృతి

ప్రజాశక్తి - రాజుపాలెం : మండలంలోని మొక్కపాడుకు చెందిన సిపిఎం సీనియర్ సభ్యుడు దుగ్గి ఆంజనేయులు (65) మంగళవారం తెల్లవారుజాము గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులునాయక్, నాయకులు ఎం.పిచ్చిరెడ్డి, ఎస్.దుర్గాబాయి సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. చలమయ్య మాట్లాడుతూ సిపిఎం ఆశయాలకు ఆంజనేయులు జీవితాంతం కట్టుబడి పని చేశారని అన్నారు. 2010లో జరిగిన భూపోరాటాలలోను, రాజుపాలెం మండలంలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాలలో, మొక్కపాడులో కుల వివక్షతను ప్రతిఘటిస్తూ జరిగిన ఉద్యమాల్లోనూ కీలక పాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. లక్ష్మీశ్వరరెడ్డి, ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘంలోనూ ఆంజనేయులు పని చేసి కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో జరిగిన అక్రమాలను బయట పెట్టడంలో ముఖ్యపాత్ర నిర్వహించాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో వాలిన వరిని లేపి కట్టిన పొలం


చిరుజల్లులు.. చలిగాలులు..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తుపాను ప్రభావంతో పల్నాడు జిల్లాలో చిరుజల్లులతోపాటు చలి గాలులు వీస్తున్నాయి. చలి తీవ్రత పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పొలాల్లో ఉన్న వరి పంటను కాపాడుకునేందుకు రైతులంతా అప్రమత్తమయ్యారు. జిల్లా వ్యాప్తంగా గత నెల 30 నుండి చల్లని గాలులు, చిరు జల్లులతో కూడిన తేలికపాటి వర్షం కురుస్తూనే ఉంది. పంట చేతికి వచ్చే సమయంలో తుపాను కారణంగా కురుస్తున్న వర్షం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నూర్పిడి చేసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నేల వాలిన వరి దుబ్బులను కట్టలుగా కట్టాలని, ఉప్పునీటి ద్రావణం పిచికారీ చేయడం ద్వారా గింజ నాణ్యత దెబ్బ తినకుండా పంటను కాపాడుకునే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఐ. మురళి రైతులకు సూచించారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో 85990 ఎకరాల్లో వరి సాగు చేయగా రబీలో 11732.5 ఎకరాలు సాగు చేపట్టారు.

అప్రమత్తమైన రైతులు

పల్నాడు జిల్లాలో ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో వరి నూర్పిడి దశలో ఉంది. తుపాను ప్రభావంతో పల్నాడు జిల్లాలో గతనెల చివరి శనివారం నుండి తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి. వివిధ గ్రామాల్లో ఇప్పటికే కోతలు పూర్తి చేసిన రైతులు తమ పంట పాడవుతుందేమోనని అప్రమత్తమయ్యారు. యంత్రాల ద్వారా పంట నూర్పిడి చేసిన రైతులు పొలంలో ఉన్న ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్ పట్టాలు కప్పి కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. బుధవారం వరకు ఇదే వాతావరణం ఉంటే కంకిదశలో ఉన్న పంటకు మానుగాయ ఆశించే అవకాశం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



బంతిపూల రైతుకు నష్టాల వాసన

ప్రజాశక్తి - రెంటచింతల

బంతిపూలు సాగు చేసే రైతులకు నష్టాల వాసన వస్తోంది. దసరా ఉత్సవాలు అనంతరం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కిలో రూ.100 పలికిన పూల ధర ఇప్పుడు రూ.40కు మించడం లేదు. ఈ ఏడాది ప్రతి రైతు తమ పొలంలో ఎంతో కొంత విస్తీర్ణంలో బంతిపూలు సాగు చేశారు. మంచికల్లు, కంభంపాడు సమీపంలోని పొలాల్లో అధికంగా బంతి సాగవుతోంది. ఒక్కో మొక్క రూ.3.50 చొప్పున ఎకరానికి 12 వేలు మొక్కలు నాటినట్లు రైతులు చెబుతున్నారు. అయితే శుభ ముహూర్తాలు ఆశించినంతగా లేకపోవడం, సరైన మార్కెట్ సౌకర్యం, సాగు గతంకంటే అధికంగా ఉండడం ధరలు తగ్గడానికి కారణాలుగా తెలుస్తు న్నాయి. కిలో రూ.60 వరకు ఉంటే తమకు గిట్టుబాటవుతుం దని, లేకుంటే నష్టాలేనని రైతులు చెబుతున్నారు.

బడిని ప్రకృతి ఒడిని చేయాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ కృష్ణకుమారి, టిడిపి నాయకులు

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని నరసరావుపేట ఎంపిడిఓ టివి.కృష్ణకుమారి అన్నారు. మండలంలోని యలమంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. బడిని ప్రకృతి ఒడిని చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మొక్కలను సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలు విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. పాఠశాలలో పచ్చదనం పెంపొందించడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి సెంటర్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియాల తాండవకృష్ణ, యరమాసు ఆంజనేయులు, నిరంజన్ పాల్గొన్నారు.

తొలగించిన ఎఎన్ఎంను తిరిగి విధుల్లో తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

అక్రమంగా తొలగించిన యానిమేటర్ జె.శ్రీకాంతిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అమాయక డ్వాక్రా మహిళలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని తప్పుడు ఫిర్యాదు చేసిన ఎపియంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తిపాడు మండలం, గొట్టిపాడుకు చెందిన శ్రీకాంతి గత మూడు సంవత్సరాలుగా యానిమేటరుగా విధులు నిర్వహిస్తుందని, నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో సదరు యానిమేటర్‌ను ఏపిఎం నిబంధనలకు విరుద్ధంగా తొలగించారన్నారు. యానిమేటర్‌ను తొలగించడాన్ని నిరసిస్తూ, ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాధాకష్ణ గ్రామసమాఖ్యకు చెందిన డ్వాక్రా మహిళలు గ్రీవెన్స్‌లో తహసీల్దారుకు వినతి పత్రం అందజేయడానికి వెళ్లారని, తహశీల్దార్ సమస్యను ఎంపియంకు సిఫార్సు చేశారన్నారు. అయితే ఎంపియం వద్ద రెండు గంటలపాటు వేచి ఉన్నా స్పందించకపోవంతో డ్వాక్రా మహిళలు తమ అనుమతి లేకుండా ఎన్ఎన్‌యంను ఎలా మారుస్తారని ప్రశ్నించారన్నారు. ఆ విధంగా ప్రశ్నించినందుకు వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టాలని పోలీసులకు ఏపిఎం ఫిర్యాదు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏఎన్ఎంను తొలగించటమే కాకుండా, ప్రశ్నించి వారిపై అట్రాసిటీ కేసులు పెడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న ఎంపియంపై చర్యలు తీసుకోవాలని కోరారు. యానిమేటర్‌ను తొలగించేటప్పుడు మెజారిటీ సభ్యులు నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అంతే కాకుండా అవినీతి ఆరోపణలు ఉన్న వారిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. అమాయక మహిళలపై అట్రాసిటీ కేసు పెట్టిన ఎంపిఎంపై అధికారులు చర్యలు తీసుకోవాలని, తొలగించిన ఏఎన్ఎంను తిరిగి విధుల్లోకి తీసుకోని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యానిమేటర్లపై రాజకీయ వేధింపుల ఆపాలని డిమాండ్ చేశారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం భాగ్యరాజు



200 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రభుత్వశాఖలకు 200 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లాలో 200 రోజుల యాక్షన్ ప్లాన్ పనులపై అధికారులతో సమావేశం నిర్వహి ంచారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి పురోగతిపై శాఖలవారీగా జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్ డిసెంబర్ రెండో వారంలో నిర్వహించ నున్నారని, యాక్షన్ ప్లాన్‌లో శాఖల వారీగా నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులు వేగవంతం చేసి పనుల పురోగతిపై అప్డేట్ నివేదిక అందించాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, పొలాలకు మంజూరు చేసిన డ్రిప్, స్పింకర్లు ఏర్పాటు, మనబడి - మనభవిష్యత్ పనులు పూర్తి చేయా లన్నారు. గ్రామల్లోని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లలో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్స్‌లో మరమ్మతు పనులకు జిల్లా మినరల్ నిధులు వినియోగంను పరిశీలించాలన్నారు. శంకరన్ నాలెడ్జి సెంటరు పనులు పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖల్లో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, బీసీ కార్పోరేషన్ ఈడీ దుర్గాబాయి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ-నామ్ ద్వారానే మిర్చి కొనుగోలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు మిర్చి యార్డులో వ్యాపారులతో అధికారులు నిర్వహించిన సమావేశం వాడీవేడిగా జరిగింది. మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, యార్డు కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు నిబంధనలపై చర్చ జరిగింది. ఈనామ్ విధానంలో కొనుగోలు జరగాలని, ప్రతి లావాదేవీ ఈనామ్‌లో నమోదు చేయాలని జెడి శ్రీనివాసరావు కోరారు. ఈనామ్ ను రద్దు చేయాలని పలువురు వ్యాపారులు కోరారు. ఈపద్ధతిని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తొలగించడం కుదరదని శ్రీనివాసరావు తెలిపారు. జీరో విక్రయాలు, బిల్లు టు బిల్లు కటింగ్‌ను నిరోధించాలని కోరారు. ఈ నా మ్ ద్వారా ప్రతి ఒక్క బస్తా లాట్ ఐడి క్రియేట్ చేసుకుని యార్డు లోపలకి ప్రవేశించాలని లాట్ ఎగ్జిట్ కూడా అలాగే జరగాలని వ్యాపారస్తులకు తెలియజేశారు. జీరోలు, కటింగ్ ల వ్యవహారంపై కఠినంగా వ్యవహరిస్తామనీ తెలియజేశారు. వ్యాపారుల సమస్యలు కూడా పరిగణలోకి తీసుకుంటామని జాయింట్ డైరక్టరు తెలిపారు.

స్థానిక ప్రతినిధులదే కీలక పాత్ర : అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ఉమ్మడి జిల్లాలో ఉన్న జెడ్‌పిటిసిలు వైసిపి అభివృద్ధికి కీలక భూమిక పోషించాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు కోరారు. గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో వైసిపి జిల్లా కార్యాలయంలో పార్టీకి చెందిన జెడ్‌పిటిసి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. స్థానిక అంశాలపై ఎప్పటికప్పుడు ప్రజలల్లో వెళ్లాలని కోరారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న తప్పులను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలపై జడ్పిటిసిలు మండల పార్టీ నాయకులతో కలిసికట్టుగా పనిచేస్తూ వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్తలు అంబటి మురళి, వనమా బాల వజ్ర బాబు (డైమండ్ బాబు), పార్టీ నాయకులు నిమ్మకాయల రాజు నారాయణ, మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ లబ్ధిదారుల రుణాలను రద్దుచేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధాని ప్రాంతంలో టిడ్కోగృహాల లబ్ధిదారులకు ఇచ్చిన రుణాలను రద్దు చేయాలని, టిడ్కోసముదాయంలో మౌలిక వసతులు కల్పించాలని సిఐటియు రాజధాని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా భాగ్యరాజు మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో టిడ్కో గృహాల్లో నివాసం ఉండే లబ్ధిదారులకు బ్యాంకు మేనేజర్ల ద్వారా ఒత్తిళ్లు రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పనులు లేక నానా ఇబ్బందులు పడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.5వేలు సామాజిక పింఛనుతో కుటుంబం నడవడమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో బ్యాంకులకు రుణాలు ఏ విధంగా చెల్లించాలని ప్రశ్నించారు. టిడ్కో సముదాయాల్లో కనీసం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల కుక్కల బెడద ఎక్కువగా ఉంటుందని, చుట్టూ పరిసరాలు శుభ్రం చేసే పరిస్థితి లేక గడ్డి పేరుకుపోయి విష సర్పాలు వస్తున్నాయని, 540 ఇళ్లకు స్కూలు లేక అంగన్వాడీ కేంద్రం లేక పిల్లలను చదివించటం కష్టంగా ఉంటుందని, మంచినీరు లేక అవస్థలు గురికావాల్సి వస్తుందన్నారు. తక్షణం స్పందించి సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న దీవెనరావు

9న భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ 9న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గుంటూరు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరు నగర భవన నిర్మాణ సంఘం డొంక రోడ్ జోన్ కమిటీ సమావేశం మురికిపూడి సారథి అధ్యక్షతన సంజీవయ్యనగర్‌లోని యూనియన్ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాన దీవెనరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉచిత ఇసుక అందజేస్తామని, సంక్షేమ బోర్డును కొనసాగిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు అవుతున్నా బోర్డును పునరద్ధరించలేదన్నారు. డొంకరోడ్డు జోన్ కార్యదర్శి పోలే విమల్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని, సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైములు వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సమా వేశంలో నాయకులు కె శ్రీనివాసరావు, జె.రాజు, బ్రహ్మయ్య, రాఘవయ్య, ప్రేమానందం, శివ తదితరులు పాల్గొన్నారు.

నందిగం సురేష్‌కు ఊరట

ప్రజాశక్తి-అమరావతి

బిజెపి నేత, మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై దాడి కేసులో వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో సురేష్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున ఆయనపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఆదేశాలిచ్చింది. విచారణను ఈ నెల 16కు వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత మార్చి 11న మందడంలో జరిగిన ఒక కార్యక్రమంలో సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి ఇతరులపై నందిగం దాడి చేశారని బిజెవైఎం నేత పి సురేష్ ఫిర్యాదు మేరకు తళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సురేష్ మళ్లీ ఫిర్యాదు చేశారు. ఈ రెండు కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నందిగం సురేష్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం పోలీసుల వాదనలు వినిపించనున్నారు.

జైపూర్‌లో కొనసాగిన కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు : జైపూర్ మున్సిపల్ కార్పోరేషన్ స్టడీ టూర్‌లో భాగంగా గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు జైపూర్ గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ రుక్మిణిరియార్‌తో సమావేశమయ్యారు. జైపూర్‌లోని రోడ్లనిర్వహణ, పారిశుధ్య పనులు, హోర్డింగుల పాలసీ, కేబుల్ వైర్ల తొలగింపు, డంప్ యార్డ్‌ల పార్కుల అభివృద్ధి వంటి పలు అంశాల గురించి చర్చించారు. అనంతరం కమిషనర్ బృందం జైపూర్ నగరంలో క్షేత్రస్థాయిలో వివిధ వార్డులను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ప్రజలు తడి, పొడి వ్యర్థాలను వేరుచేసి మున్సిపల్ కార్మికులకు అందించడం, ఒక ఈ ఆటో ద్వారా షుమారు 8 వందల ఇళ్ల నుండి వ్యర్థాలను సేకరించడం పరిశీలించారు. కమ్యూనిటీ కంపోస్టింగ్‌లో భాగంగా స్థానికులు ప్రతాప్ అగర్వాల్ మట్టికుండల ద్వారా మట్కా కంపోస్టింగ్ చేసే విధానాన్ని పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. పబ్లిక్ టాయ్ లెట్స్‌ని పరిశీలించి చాలా పరిశుభ్రంగా నిర్వహించడం, అందులో ఉపయోగించిన శానిటరీ న్యాప్‌కిన్స్ దహనం చేయడానికి యంత్రాలు ఉండడం చూశారు. ఆర్‌ఆర్‌ఆర్ యూనిట్‌ని పరిశీలించారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొ ంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు అందరూ చేయూత ఇవ్వాలని, వారిని గౌరవించాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి అన్నారు.మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రాజాగారి తోటలోని మునిసిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు శారీరక వైకల్యాన్ని మరచి మనోధైర్యంతో ముందుకు సాగాలని, శారీరక, మానసిక వైకల్యంతో జన్మించిన చిన్నారులకు సమగ్రశిక్ష ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు, ఉపకారణాలు గురించి తెలియ జేశారు. ఎంఇఒ ఖుద్దూస్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు బడికి వెళ్లే వారికి ఎస్కార్ట్, రవాణా అలవెన్సలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయురాలైన పొదిలి మేరీ రాజేశ్వరిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 జ్యోతికిరణ్, పాఠశాల హెచ్‌ఎం జె.గురుబ్రహ్మం, ఉపాధ్యాయులు కె.సుజాత, షేక్.ఆసియాభాను, భారతి, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక బాలాజీ రావు పేటలోని భవిత సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెనాలి మండల విద్యాశాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం లక్ష్మీనారాయణ, వి జయంతి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐఈడి ఉపాధ్యాయులు సునీల్, సునీత, రజిని, ఉపాధ్యాయులు నంద కిషోర్, ఎంఈఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి

ప్రజాశక్తి - తుళ్లూరు : తుళ్లూరులో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం భవిత కేంద్రంలో జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ రాజశేఖర్, కె.వి.ఆర్ జడ్పి హైస్కూల్ హెచ్ ఎం సత్యవతి, హై స్కూల్ స్పెషల్ ఎడ్యుకేటర్ నాగబాబు పాల్గొన్నారు. వికలాంగులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - కొల్లిపర : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్లిపర లోని ఎంపీపీ ఎస్ ఆర్ భవిత కేంద్రం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి 1 జి సాల్మన్ రాజు 2 కే ఝాన్సీ లతా ఎంపీపీ భీమవరపు పద్మావతి భీమవరపు వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు డి సురేష్ బాబు పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం, చిర్రావూరు గ్రామాల్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లి రూరల్‌ప రిధిలో మంగళవారం రాత్రి గంజాయి విక్రయాలు జరుపుతున్న బాజీ, లక్ష్మణ్ సింగ్‌ల వద్ద నుంచి 230 గ్రాముల గంజాయి ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయాలు జరుపుతున్న ఇరువురిని కోర్టుకు హాజరుపరచి, రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి- నాదెండ్ల

నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం, కనపర్రు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మస్తానమ్మ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో ఎరువులు యాజమాన్యం, పురుగు మందుల వాడకంపై వివరించారు. ఏరువాక సీనియర్ శాస్త్రవేత్త ఎం.నగేష్ మాట్లాడుతూ శనగ, నువ్వులు, మొక్కజొన్న, మిరప వంటి పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు అంతా దూరంగా ఉండాలని ఎస్సై బాలకృష్ణ అన్నారు. వంకాయలపాడు పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, బాలల హక్కులు తదితర అంశాలపై తెలియజేశారు.



మహిళలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -దాచేపల్లి

ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు పట్ల అప్రమత్తంగా ఉండాలని దాచేపల్లి సీఐ పి.భాస్కర్ సూచించారు. మహిళల భద్రతపై మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులతో పాటు, మహిళల భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ మీద అవగాహన కల్పించారు. ఎస్సై సౌందర్ రాజన్, ఏపీ మోడల్ స్కూలు విద్యా కమిటీ చైర్మన్ అంబటి రవి, ప్రిన్సిపాల్ రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండల పరిధిలోని మండాది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడీ సూపర్వైజర్ లీలావతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, సరైన వయసు రాకుండానే పిల్లలకు వివాహం చేయడం వల్ల అనేక దుష్ప్రభావాలు తలెత్తుతాయని చెప్పారు.

వికలాంగులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి- మాచర్ల

దివ్యాంగులు ప్రత్యక్ష దైవాలని.. వారికి మానవతా దృక్పథంతో సేవలు అందించాలని మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మాచర్ల పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు, శ్రీమాకష్ట సేవా సంస్థ అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే అంధత్వాన్ని కూడా అధిగమించవచ్చని, ఎంతోమంది చిన్నారులు చిన్నతనం నుంచి దివ్యాంగులై ఉండి ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించారనిగుర్తు చేశారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

పాఠశాలను సందర్శించిన జడ్జి..

దాచేపల్లి : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం ఫాతిమా మాతృ విభిన్న ప్రతిభావంతుల పాఠశాలను గురజాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వై.శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి కావాల్సిన అవసరాలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో గురజాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందపాటి శ్రీనివాసరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ షేక్ జానీ బాషా, సయ్యద్ లాలా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అమల కుమారి, అసిస్టెంట్ సిస్టర్ ఫాతిమా మరియా రాణి తదితరులు పాల్గొన్నారు.



ఈపూరులో వికలాంగ విద్యార్థులతో ఎస్సై



సత్తెనపల్లిలో పిల్లలకు బహుమతుల ప్రదానం

దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు..

ఈపూరు : దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని ఎస్సై ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సహిత విద్య వనరుల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.రామకష్టారెడ్డి, ఐఈఆర్టీఉపాధ్యాయులు శివరామకష్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.



మాచర్లలో పండ్లు పంచుతున్న జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్



దాచేపల్లి పాఠశాలను సందర్శించిన జడ్జి

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

సత్తెనపల్లి రూరల్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సత్తెనపల్లి పట్టణంలోని వెంగళరెడ్డినగర్లో ఉన్న భవిత కేంద్రంలో నిర్వహించారు. సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. భవిత కేంద్రం రిసోర్స్ టీచర్ శ్రీనివాస్, మండల లీగల్ సెల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రీట్మా, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - క్రోసూరు

బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ధనుష్ అన్నారు. గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలల హక్కులు-బాల్యవివాహాల నిర్మూలన అనే అంశంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఆశ వర్కర్లు పాఠశాలలు విజిట్ చేసి పిల్లల ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. గుడ్ షెపర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ విన్నరసి, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖ శాంసన్ , సంస్థ సిబ్బంది బాబు, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రభావతి, అమర జ్యోతి, శివుడు తదితరులు పాల్గొన్నారు.



'కూటమి ప్రభుత్వంలో అమరావతికి ఊపిరి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర రాజధాని అమరావతి అభివద్ధికి ప్రభుత్వం రూ.11 వేల కోట్లను కేటాయించడం శుభ పరిణామమని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మాలపాటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ అనాలోచిత, అసమర్థ విధానాలతో రాజధాని అమరావతి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా ఉందన్నారు. అమరావతిని నిర్వీర్యం చేయాలని కుట్రలు పన్నిందని, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులపై లాఠీ ఝుళిపించిందన్నారు. రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి, ఎందరో ప్రాణాలను బలిగొందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అమరావతికి కొత్త ఊపిరి పోసిందని తెలిపారు. రాజధాని నిర్మాణాన్ని పున్ర ప్రారంభించి, చివరి దశలో ఉన్నటువంటి భవనాలను పూర్తి చేసి పరిపాలన సౌలభ్యం కోసం అధికారులకు కేటాయించనున్నారని చెప్పారు.

'సామాజిక మాధ్యమాలతో యువత పక్కదారి'

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత పక్కదారి పడుతున్నారని.. తద్వారా జీవితాలను నాశనం చేసుకుంటున్నారనిరు విజయపురి సౌత్ ఎస్సై షేక్ మహ్మద్ షఫీ, ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి అన్నారు. 'మీలో మేము - మీతో మేము" కార్యక్రమంలో భాగంగా విజయపురి సౌత్లోని ఏపీఆర్జేసీ కళాశాలలో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. యువత సోషల్ మీడియా ఉచ్చులో పడవద్దని హితవు పలికారు. లైసెన్సు లేకుండా వాహనాలు తీయవద్దని.. వాహన నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. యుక్త వయస్సులో భావోద్వేగాలకు లోనుకాకుండా సరైన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ వార్డెన్ నయీమ్ భాను, ఏటీపీ సతీష్ బాబు, విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం అమ్మకాల వివరాలు తెలియజేయాలి

ప్రజాశక్తి- మాచర్ల

ప్రభుత్వ ఆదేశాల మేరకు మాచర్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్లం వ్యాపారులు నల్లబెల్లం అమ్మకాల వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలని సీఐ వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నల్లబెల్లాన్ని కేవలం వ్యవసాయ, పాడి అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఆల్కహాల్ ఉత్పత్తులు(నాటు సారా) వంటివాటికి ముడిసరుకుగా వినియోగించకూడదన్నారు. స్థానిక బెల్లం వ్యాపారులు ప్రతి నెలా 1, 15వ తేదీల్లో బెల్లం అమ్మకాలను ఎక్సైజ్ స్టేషన్కు తెలియజేయాలని కోరారు.

గ్రామాల్లో గేదెల పెంపకానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి- రెంటచింతల

గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత పాడిపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్నారని.. పేద, మధ్యతరగతి కుటుంబాల వారు గేదెల పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సొంటి రెడ్డి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మంచికల్లు పశువైద్యశాల పరిధిలోనే పాలువాయి గ్రామంలో 21వ పశుగణన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున దీపక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 25 గోకులాలు మంజూరు కాగా... అందులో మంచికల్లు, పాలువాయి గ్రామాలకు నలుగురిని ఎంపిక చేశామన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - నకరికల్లు

విద్యార్థులు నిషేధిత మాదకద్రవ్యాలకు అలవాటు పడి, జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై సురేష్ తెలిపారు. మండలంలోని కుంకలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిషేధిత గంజాయి, మాదకద్రవ్యాలను ఎవరైనా వాడుతున్నట్లయితే 1972 కు ఫోన్ ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన బురదగుంట నాగరాజు అనారోగ్యానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకు వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలని ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్నాడు. ఆ మేరకు నిధులు విడుదల కావడంతో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు.. నాగరాజు కుటుంబ సభ్యులకు రూ.10,06,524 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, జోరుగ దాసు, షేక్ ఇమాంస, కాట్రగడ్డ లక్ష్మణరావు, బురదగుంట అంజలి, బురదగుంట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి కరాటే పోటీలకు అరవింద స్కూల్ విద్యార్థిని

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

'స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' వారు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి అరవింద స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 68వ నేషనల్ స్కూల్స్ గేమ్స్ కరాటే అండర్-17లో ప్రతిభ చూపిన ఏడో తరగతి విద్యార్థిని కొండవీటి వసుధ జాతీయస్థాయికి ఎంపికైంది. ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. యాజమాన్యం , ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. చిన్న వయసులోనే జాతీయస్థాయికి చేరుకోవడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహంతోపాటు.. కరాటే శిక్షకుడు మహేష్ శిక్షణ కారణమని అకాడమిక్ ఇన్చార్జి రజియా సుల్తానా తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ.. జాతీయస్థాయిలో మంచి ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు.

పశువైద్యశాల ప్రహరీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి- మంగళగిరి

నవులూరు పాత రైల్వే గేటు వద్ద ఉన్న మంగళగిరి ప్రాంతీయ పశు వైద్యశాల ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇక్కడ ప్రహరీ కూలిపోయి.. ఆసుపత్రికి రక్షణ లేకుండా పోయింది. స్థానికుల అభ్యర్థన మేరకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి స్పందించింది. రోటరీ ఆధ్వర్యంలో మంగళవారం సుమారు 75 వేల రూపాయల వ్యయంతో గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులను రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల శ్రీనివాసరావు, అందే మురళి పర్యవేక్షించారు. క్లబ్ ప్రతినిధులకు స్థానిక టీడీపీ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, వేమూరి మైనర్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

వ్యవసాయరంగంలో విద్యార్థినుల భాగస్వామ్యం పెంచేలా ..

యారా ఫెర్టిలైజర్స్‌తో ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ఎంవోయూ

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, యారా ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,మధ్య మంగళవారం అవగాహనా ఒప్పందం కుదిరింది. ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి సమక్షంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రరావు, యారా ఫెర్టిలైజర్స్ ప్రతినిధి మంజుల అవగాహన పత్రాలను మార్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా వ్యవసాయ రంగంలో విద్యార్థినుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసి, వారిలో ప్రతిభను వెలికితీస్తూ, వ్యవసాయ రంగంలో ముందుకు వెళ్లడానికి ఆర్థిక స్వావలంబన చేకూరే విధంగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. అగ్రనమి (సస్య పోషణ) సాయిల్ సైన్స్, కాఫ్ ఫిజియాలజీ తదితర సబ్జెక్టుల్లో రెండు సంవత్సరాలు పాటు ఉపకార వేతనాలు మంజూరు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయము డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, ఏవీ రమణ, బి.శ్రీలక్ష్మి, ఎ.మణి, పరిశోధన సంచాలకులు పి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న యూనివర్సిటీ ప్రతినిధులు

పంట కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే..

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లో ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశామని తెనాలి మండల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.ఉషారాణి తెలిపారు. మంగళవారం స్థానిక లింగారావు సెంటర్ వద్ద రైతు సేవా కేంద్రంలో ధాన్యం సేకరణ, కొనుగోలు, రవాణా ప్రక్రియను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఓఎస్‌డీ సీహెచ్ ఏసురత్నంతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ధాన్యం పండించిన రైతుకు కనీస మద్దతు ధర అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వడ్ల గింజల్లో 24 శాతం తేమతో మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొల్లిపర మండలంలో 130 మంది రైతుల నుంచి 9,500 ఎకరాల్లో 735 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించి 110 మంది రైతుల ఖాతాల్లోకి రూ.1.41 కోట్లు నగదును జమ చేశామన్నారు. తెనాలిలో 36 మంది రైతుల నుంచి 229 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రూ.26 లక్షలు జమ చేశామని వివరించారు. దుగ్గిరాల మండలంలో 70 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 9 మంది రైతులకు రూ. 1.26 లక్షలు నగదును జమ చేసినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ సాగర్, ఏఈఓలు మోహన్, గోపి, జీడీసీ ఎం.శ్రీనివాసరావు, రైతులు అన్నాబత్తుని శ్రీనివాస్, దొడ్డపనేని సురేష్, పాలేటి ప్రసాద్, వంపుగళ్ల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం రవాణా లారీని పరిశీలిస్తున్న అధికారులు

నగరపాలక సంస్థ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి- మంగళగిరి

నగరపాలక సంస్థ అభివద్ధికి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని కొత్తపేటలో మంగళవారం ఆయన పర్యటించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంటింటికీ చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై కార్పొరేషన్ అధికారులతో తొలుత చర్చించారు. ఆర్‌టీఎంఎస్ స్కానర్ల పనితీరును కొత్తపేటలో స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఆలిం బాషా, అదనపు కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలి

ప్రజాశక్తి - మంగళగిరి

చిలువూరు, తుమ్మపూడి గ్రామాల్లోని సుమారు 600 మంది పేద విద్యార్థుల విద్యా హక్కును కాపాడాలని న్యాయవాది, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ నాగరాజు కోరారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి నుంచి దేశ ప్రధాని కార్యాలయాలకు లేఖలు పంపినట్లు వివరించారు. మంగళవారం మంగళగిరిలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇక్కడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఏర్పాటు అవసరమన్నారు. 2023లో ప్రభుత్వం చిలువూరులో స్థలాన్ని పరిశీలించిందని.. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదేని తెలిపారు. చిలువూరులో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని.. అప్పటి వరకు ఏదైనా ప్రభుత్వ పాఠశాలలో తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అభ్యాస ఫౌండేషన్ చైర్మన్ చిలువూరు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్ మాదిగ, కుక్కమల్ల శేఖర్ మాదిగ, చిలువూరు ఉదయ్ దాస్ మాదిగ, అనిల్ మాదిగ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

చిన్నారులకు పాలతోపాటు అనుబంధ ఆహారం అవసరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

చిన్నారులకు పాలతో పాటు అనుబంధ ఆహారం తప్పనిసరని జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి ధారావత్ రాజు నాయక్ అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా తెనాలి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందించడం ద్వారా వారి భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. తెనాలి ఉప జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ ఈదుగులమూడి అన్నపూర్ణ మాట్లాడుతూ తల్లిపాలు సేవించిన చిన్నారులకు కొలెస్ట్రామ్ ఎంజైమ్ అభివద్ధి చెంది వ్యాధి నిరోధకశక్తిగా ఉపకరిస్తుందన్నారు.



ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- మంగళగిరి

ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వీవీ జవహర్‌లాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మంగళగిరి సీఐటీయూకార్యాలయంలో పెనుమాక ఆటో స్టాండ్ డ్రైవర్ల విస్తత సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు భద్రతలేని జీవితాన్ని గడుపుతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రవాణా చట్టం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. తక్షణమే జీవో నంబరు ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై.కమలాకర్, ఎం.బాలాజీ, టి.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెనుమక ఆటో స్టాండ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా జి.నాగరాజు, కె.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.



పంటలకు బీమా తప్పనిసరి

ప్రజాశక్తి- దుగ్గిరాల

రబీ పంటలైన మొక్కజొన్న, మినుము, పెసర పంటలకు రైతులు బీమా చేయించాలని మండల వ్యవసాయ అధికారిణి పి.శిరీష సూచించారు. మండలంలోని చింతలపూడి గ్రామంలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మొక్కజొన్నకు రూ.114, జొన్నకు రూ.48, మినుముకు రూ.50, పెసరకు 45 రూపాయలు చెల్లించి రైతు సేవా కేంద్రాలలో డిసెంబర్ 15 లోపు బీమా చేయించుకోవాలని చెప్పారు. కౌలు రైతులు కూడా గుర్తింపు కార్డు గానీ, రైతు అనుమతి పత్రంతో గానీ బీమా చేయించుకోవచ్చని తెలిపారు. రైతులకు పరీక్షించిన మట్టి నమూనా పత్రాలను అందజేశారు. ఏఈఓ రమేష్ పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని అన్వరీ ఇస్లామిక్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మదరసా ఆయిషా సిద్దీఖాలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో అన్వరీ ఇస్లామిక్ సెంటర్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సిలార్, షబ్బీర్, ఖదీర్, సందాని, రఫీ, అబ్దురహీం, మదరసా ప్రిన్సిపాల్ అబ్దుల్ అలీమ్ జామాయిా, మదరసా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు



చెన్నకేశవరావుకు డాక్టరేట్ పట్టా అందచేస్తున్న వీసీ తదితరులు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ మడకా కృష్ణ చెన్నకేశవరావుకు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. చెన్నకేశవరావు 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ కాంపాక్ట్ సీపీడబ్ల్యూ ఫెడ్ సర్క్యులర్లీ పోలరైజ్డ్ వైడ్ అండ్ డ్యూయల్ బ్యాండ్ యాంటీనాస్ ఫర్ 5జీ, వైర్‌లెస్ ల్యాన్ అండ్ శాటిలైట్ అప్లికేషన్స్' అనే అంశంపై పరిశోధన చేశారని, ఆయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పచియానన్ ముత్తుస్వామి గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా మడకా కృష్ణ చెన్నకేశవరావును వీసీ, విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



సర్టిఫికెట్లు అందుకున్న వారితో చలమయ్య కాలేజి ప్రిన్సిపాల్ తదితరులు

చలమయ్య విద్యార్థులకు నైపుణ్యశిక్షణలో సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో మ్యాజిక్‌బస్ ఇండియా ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణను పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకష్ణప్రభు అధ్యక్షత వహించగా, కమిటీ సభ్యులు కర్పూరపు సూర్యనారాయణ పాల్గొన్నారు. రామకష్ణప్రభు మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యత కలిగి ఉంటే రాణిస్తారని, అర్హత కలిగిన ఉద్యోగాలు పొందుతారని అన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్థాయిలో 3వేలకుపైగా బ్రాంచిలు కలిగి విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా, తమ కాళ్లపై తాము నిలబడేటట్లు తీర్చిదిద్దాలనే ఆశయంతో పనిచేయటం అభినందనీయం అన్నారు. సూర్యనారాయణ మాట్లాడుతూ సదాశయంతో పనిచేస్తున్న మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్‌ప్లానింగ్, వర్క్ ఎథిక్స్ మొదలైన వాటిని క్షుణ్ణంగా నేర్చుకొని భవిష్యత్తులో రాణించాలని అన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పుష్పలత, కళాశాల ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు.



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

కళ్లం కాలేజీలో ముగిసిన ఐబిఎం శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

కళ్ళం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో ఐబిఎం కంపెనీ స్కిల్ బిల్డ్ టెక్ క్యాంప్-ఎడ్యునెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ ముగిసింది. ఈ శిక్షణలో దాదాపు 500 మంది బి.టెక్ మూడో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి..యస్.బి.రెడ్డి తెలిపారు. శిక్షణలో విద్యార్థులు అనేక సాంకేతిక అంశాలపై శిక్షణ పొందడమే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్‌పై ప్రాజెక్టులను నిర్వహించారని, ఐబీఎం కంపెనీ వారి లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లను వివిధ సాంకేతిక కోర్సులను ఉచితంగా పొందటమే కాకుండా ఉద్యోగ సంబధిత సర్టిఫికెట్ లను పొందవచ్చని కళాశాల డీన్- కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డాక్టర్ పీ ఎల్ మాధవ రావు తెలిపారు. ఈశిక్షణలో ట్రైనర్‌గా నరేంద్ర ఏలూరి వ్యవహరించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు అభినందించారు.

కిట్స్ అక్షర్‌తో ఐ ప్రాసెస్ ఎంఒయు

ప్రజాశక్తి-గుంటూరు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిధులు

యనమదలలోని కిట్స్ అక్షర్ కాలేజి ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ఐసీఐసిఐలో భాగస్వామ్యంగా వున్న ఐ ప్రాసెస్స్ సంస్థతో ఎంఒయు కుదర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ కోయి సుబ్బా రావు తెలియజేశారు. భవిష్యత్‌లో ఉపాధి కల్పనలో ఇటువంటి ప్రముఖ ఎంఎన్‌సి కంపె నీలతో ఒప్పందం ద్వారా మరిన్ని అవకాశాలను విద్యార్థులకు చేకూరుస్తామని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఐ ప్రాసెస్ కంపెనీ వారు నిర్వహించే ప్రతి ప్రాంగణ ఎంపిల్లో మొదటి ప్రాధాన్యత కిట్స్ అక్షర కళాశాల విద్యార్థులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ కోటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనికేషన్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. ఎంఒయు కుదుర్చుకున్నందుకు ఐప్రాసెస్ కంపెనీ వారికి కళాశాల సెక్రటరీ కోయిశేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, టిపిఒ సాయి కృష్ణారెడ్డి, వివిధ విభాగాధిపతులు కృతజ్ఞతలు తెలిపారు.

పల్నాటి చరిత్ర దేశం నలుమూలలా విస్తరించేలా కృషి

ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి. ఆంజనేయులు - పల్నాడు ఉత్సవాల్లో 4వ రోజు రసవత్తరంగా కోడిపోరు

ప్రజాశక్తి కారంపూడి



పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకుని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరించే విధంగా కృషి చేయవలసిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందని ప్రభుత్వ చీఫ్‌విప్ జి.వి ఆంజనేయలు తెలిపారు. మంగళవారం పల్నాడు ఉత్సవాల్లో భాగంగా అలనాటి పల్నాటి చరిత్ర లో చేపట్టిన కోడిపోరు ఘట్టాన్ని ఉత్సవాల్లో నాలుగవ రోజు వీర్ల దేవా లయ ప్రాంగణంలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యాం తరపున పల్నాటి బ్రహ్మ నాయుడి చిట్టిమల్లును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతబూనారు. గురజాల రాజ్యాం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగి డేగను గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల. రాము చేతబట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందేలను నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతు పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని తెలిపారు. జివి ఆంజనేయులు మాట్లాడుతు సుమరు 900 సంవత్సరాలుగా పల్నాటి వీరాచార ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని వీరాచార వంతులు వారి ఆచారాన్ని పోగొట్టుకోకుండా సాంప్రదయబద్ధంగా ఉత్సవాలు కొనసాగిస్తున్నారని అయన అన్నారు. కోడిపోరు కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు బాష్యం ప్రవీణ్, పెడన ఎమ్మెల్యే కాగిత కష్ణప్రసాద్, పామూరు ఎమ్మెల్యే వర్ల. కుమార్ రాజా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన. మల్లికార్జునరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని కోడిపందేలను విక్షించి పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కుర్రి. శివరెడ్డి, యనుముల. కేశవరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, ఉన్నం. లక్ష్మీనారాయణ, కారంపూడి సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్, గోళ్లా. సురేష్ యాదవ్, చప్పిడి. రాము, గోరంట్ల. నాగేశ్వరరావు, టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కరాటేలో కార్తీక్‌రెడ్డికి నాలుగు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



సౌత్ ఆఫ్రికాలోని డర్బన్ వేదికగా నవంబర్ 28 నుండి డిసెంబర్ 1 వరకు జరిగిన కామన్ వెల్త్ కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీలలో అరబండి కార్తీక్ రెడ్డి నాలుగు పతకాలు గెలుచుకొని, అంత ర్జాతీయ వేదికలపై తెలుగు వారి ఖ్యాతిని నిలబెట్టాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఎలైట్, క్లబ్ కేటగిరీలలో వేర్వేరు విభాగాల్లో పోటీ పడిన కార్తీక్ రెడ్డి..పసిడి,రజిత(రెండు), కాంస్య పతకాలు కైవసం చేసుకొని అందరి దృష్టి ని ఆకర్షించాడు. తన ప్రతిభతో దేశాన్ని గర్వపడేలా చేసిన కార్తీక్ రెడ్డి భారత్ కరాటే కు గొప్ప పేరు తీసుకువచ్చాడని భారత కరాటే హెడ్ కోచ్ కొండ్రు కీర్తన్ ఈ సందర్భంగా ప్రశంసల వర్షం కురిపించాడు. అత్యుత్తమ నైపుణ్యాలతో పాటు క్రీడ పట్ల అంకితభావం కలిగి ఉన్నందుకే కార్తీక్ రెడ్డి కి ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన కొనియాడారు. ఈ కామన్ వెల్త్ కరాటే చాంపియన్ షిప్ పదకొండవ ఎడిషన్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి నాలుగు పతకాలతో మెరవడం పట్ల నిర్వాహకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మొత్తం 15 మంది క్రీడాకారులు ఈ కరాటే ఈవెంట్ లో పాల్గొనగా, వారిలో కార్తీక్ రెడ్డి కి మాత్రమే నాలుగు పతకాలు లభించటం విశేషం. తన కుమారుడు అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల తండ్రి సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ ఎ.చంద్రశేఖరరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేసారు.

వర్సిటీలో ముగిసిన సౌత్ వెస్ట్‌జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విజేతగా మంగుళూరు యూనివర్సిటీ

ద్వితీయ స్థానంలో తిరువల్లూరు యూనివర్సిటీ

సావిత్రిబాయి పూలే యూనివర్సిటీకి తృతీయ స్థానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ వెస్ట్ జోన్ పురుషుల అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో టీం ఛాంపియన్షిప్‌ను మంగళూరు యూనివర్సిటీ కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో తిరువల్లూరు యూనివర్సిటీ నిలువగా, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ మూడవ స్థానంలో నిలిచింది. పోటీల చివరి రోజు ఫలితాలను పోటీల నిర్వాహక కార్యదర్శి, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పీపీఎస్ పాల్ కుమార్ వెల్లడించారు.

చివరి రోజు ఫలితాలు

109 కేజీల విభాగంలో మంగళూరు యూనివర్సిటీ క్రీడాకారుడు ప్రత్యూష్ 312 కేజీల బరువులెత్తి బంగారు పతకాన్ని గెలుపొందారు. జై నారాయణ వ్యాస్ యూని వర్సిటీ క్రీడాకారుడు వినోద్ లఖానీ 308 కేజీల బరువులెత్తి వెండి పతకాన్ని సాధించాడు. యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ క్రీడాకారుడు ఎన్. పి . అమల్ కాంస్య పతకం పొందాడు.

ప్లస్ 109 కేజీల విభాగంలో

మహారాజ గంగా సింగ్ యూనివర్సిటీ క్రీడా కారుడు కేశవ్ బిస్సా 335 కేజీల బరువులు ఎత్తి బంగారు పతకాన్ని సాధించారు. మంగళూరు యూనివర్సిటీ క్రీడాకారుడు జోష్వా రాజకుమార్ 297 కేజీల బరువులెత్తి సిల్వర్





పతకాన్ని సాధించారు. యోగివేమన యూనివర్సిటీ క్రీడాకారుడు గోగులోతు రాజశేఖర్ 295 కేజీల బరువులెత్తి కాంస్య పతకం సాధించారు. విజేతలకు ఏఎన్యూ వీసీ ఆచార్య కే. గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కే.రత్నషీలామణి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బి.రవి నాయుడు, టెక్నికల్ కమిటీ చైర్మన్ బడేటి వెంకటరామయ్య, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి. జాన్సన్, ఆచార్య ప్రమీల రాణి, ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, ఏపీ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ డిల్లాబాబు, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ ఎం. వి. మాణిక్యాలరావు తదితరులు ట్రోఫీలు అంద జేశారు.